talent sprint

enRight PR

# We Are in The News

Eenadu

Page: State

Date: 04, July 2010

# సాంకేతిక విద్యలో నాణ్యత పెరగాలి

## అమెరికన్ కాన్సుల్ జనరల్ క్యూర్



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కార్నెలిస్ ఎం క్యూర్

రాయదుర్గం, జులై 3 (న్యూస్‌టుడే): సాంకేతిక విద్యలో నాణ్యత పెరగాల్సిన అవసరముందని నగరంలోని అమెరికన్ కాన్సుల్ జనరల్ కార్నెలిస్ ఎం క్యూర్ అన్నారు. సాంకేతిక వృత్తి నైపుణ్య శిక్షణ సంస్థ 'టాలెంట్ స్ప్రింట్' గ్రాడ్యుయేషన్ దినోత్సవం శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఐఎస్‌బీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత్ విద్య, మానవవనరులను ఉత్పత్తి చేస్తుండగా చైనా వస్తూత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భారత్ గణనీయ అభివృద్ధి సాధిస్తుండడంతో నేడు ఎంతో మంది విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు మాతృదేశానికి వస్తున్నారని చెప్పారు. విజ్ఞానం, మేధస్సుతో కూడిన వ్యాపారం వృద్ధి చెందుతోందని చెప్పారు. శాస్త్ర, సాంకేతికలో నాణ్యత ప్రమాణాలు మరింత పెరగాల్సి ఉందని, నైపుణ్యాం పెంపొందించే శిక్షణ అవసరం ఉందని వివరించారు. ఐఎస్‌బీ డీన్ అజిత్ రంగ్నేకర్ మాట్లాడుతూ విలువలు, వృత్తిపై నిబద్ధత, సామాజిక సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. భారత్‌లో నైపుణ్యానికి కొదవలేదని, దాన్ని వెలికితీయాల్సిన చొరవకావాలని పేర్కొన్నారు. టాలెంట్ స్ప్రింట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జేఏ చౌదరి ప్రసంగిస్తూ వృత్తినైపుణ్యం పెంపొందించడం, తద్వారా ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తమ సంస్థను స్థాపించామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీపీల్యాబ్స్ ఛైర్మన్ శశిరెడ్డి, ఇన్‌ఫోటెక్ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, మైక్రోసాఫ్ట్ జీఎం మూర్తి ఉప్పలూరి, పొలారిస్ ఎస్‌వీపీ దేబాశిష్ గంగూలీ, పీపుల్ క్యాపిటల్‌ఎండీ శ్రీనిరాజు, టాలెంట్ స్ప్రింట్ సీఈఓ శంతనూ పాల్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఐదుగురు విద్యార్థులు శ్రీనివాస్, నరేంద్రబాబు, శివకుమార్, సంతోష్, రామకృష్ణ, శ్రీకాంత్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. 168 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు.

## నియోజకవర్గానికో బీసీ బాలుర కళాశాల హాస్టల్

కాచిగూడ: హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు మరో 15 బీసీ బాలుర కళాశాల హాస్టళ్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కోదానిలో 100 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తారు. జిల్లాలో ఇప్పటికే ఒక బాలికల కళాశాల, దారుల్‌షిఫా, అంబర్‌పేట, చార్మినార్, మలక్‌పేట, సైదాబాద్‌ల్లో ఐదు బీసీ బాలుర కళాశాల హాస్టళ్లు పనిచేస్తున్నాయి. ఒక్కో హాస్టల్‌లో 100 మంది చొప్పున 600 మంది విద్యార్థిని, విద్యార్థులకు వసతిని కల్పించారు.

### గత ఏడాది అక్టోబరులో...

గత అక్టోబరులో 15 బాలికల కళాశాల హాస్టళ్లను మంజూరు చేసింది. అయితే హాస్టళ్ల ఏర్పాటుకు అద్దె భవనాలు దొరక్కపోవడంతో గతేడాది కేవలం మలక్‌పేట, నాంపల్లి, అంబర్‌పేట, గోషామహల్, సనత్‌నగర్ హాస్టళ్లను మాత్రమే ప్రారంభించారు. అద్దె భవనాలు దొరకడంతో మిగిలిన 10 బాలికల కళాశాల హాస్టళ్లను ఈ ఏడాది ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు జిల్లా బీసీ సంక్షేమాధికారులు దరఖాస్తులను కూడా ఆహ్వానించారు.